క్లుప్తంగా

అవార్డు గ్రహీతలకు సన్మానం



అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న అధ్యాపకులు

వైవీయూ: దేశ భవిష్యత్తు నిర్మాతలను తయారు చేసే వృత్తి అధ్యాపక వృత్తే అని కడప ప్రభుత్వ పురుషుల కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రమేష్ అన్నారు. కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కారాలు అందుకున్న అధ్యాపకులు డాక్టర్ ఆర్.నీలయ్య, డాక్టర్ వసీవుల్లా భక్తియారిలను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీతలు మాట్లాడుతూ పురస్కారం దక్కడం తమపై మరింత బాధ్యత పెంచిందన్నారు.మీ కార్యక్రమంలో అధ్యాపకులు డా.మధుసూదన్, డా.నాగరాజు, డా.కృష్ణవేణి, రెడ్డిబాషా, మంజుభార్గవి, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

24న సంస్మరణ సభ

కడప వైఎస్ఆర్‌సర్కిల్: సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు కె.లింగమూర్తి సంస్మరణ సభ నగరంలోని నూర్జహాన్ షాదీఖానాలో ఈ నెల 24న నిర్వహిస్తున్నట్లు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రవిశంకర్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఆర్‌సీపీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ లింగాల గ్రామానికి చెందిన లింగమూర్తి విద్యార్థి దశలో కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితుడై యువజన సంఘం, రైతు సంఘం నాయకులతో కలిసి ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారన్నారు. రాయలసీమ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఉద్యమాలు నిర్వహించారన్నారు.

వృత్తి విద్యా నైపుణ్యంతో భవిష్యత్తుకు భరోసా

కడప ఎడ్యుకేషన్: వృత్తి విద్యా నైపుణ్యం.. భవితకు భరోసా ఇస్తుందని చెమ్మియాపేట బాలికల హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మేరీ అన్నారు. బ్యూటీ అండ్ వెల్‌నెస్ కార్యక్రమంలో భాగంగా నగరంలోని బ్యూటీ సెలూన్‌కు 9, 10వ తరగతుల విద్యార్థులను ఆమె తీసుకెళ్లారు. అధునాతన పద్ధతిలో సౌందర్య సాధనాలను ఎలా ఉపయోగించాలనే విషయంలో శిక్షణ ఇచ్చారు. హెచ్‌ఎం మేరీ మాట్లాడుతూ వృత్తి విద్యా కోర్సుల ద్వారా భవిష్యత్తులో నిరుద్యోగ సమస్యను నివారించేందుకు వీలవుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు



మరమ్మతుల అనంతరం మార్గబిలం

కడప కార్పొరేషన్: కడప నగరంలోని పాత కడపలో చర్చికి ఎదురుగా కల్వర్టుపై ఉన్న మ్యాన్‌హోల్‌కు ఇనుప గ్రిల్ పూర్తిగా దెబ్బతిది. దీనిపై ఈ నెల 17వ తేదీన ప్రమాదకరంగా మ్యాన్‌హోల్ శీర్షికన వార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన నగరపాలక అధికారులు మరమ్మతులు చేయించగా, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

చిన్నారులకు ఉజ్వల భవిత



మాట్లాడుతున్న సమీర్‌బాషా, దేవదత్తం

కడప కల్చరల్: చిన్నారులకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సమీర్ బాషా, జేవీవీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏడీ.దేవదత్తం అన్నారు. స్థానిక న్యూ శారదానికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో బుధవారం జేవీవీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం-2009 ప్రకారం పిల్లలందరికీ విద్య అందించాలని ఉన్నా.. నేడు ఆ పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నేటితరం విద్యార్థుల ఆలోచనా విధానాన్ని సరైన మార్గంలో పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల బయన్న, వెంకటేశ్వర్లు చేసిన‘ సైన్స్ అండ్ మ్యాజిక్‘ ఆకట్టుకుంది. కరస్పాండెంట్ అక్బర్‌బాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరిస్తాం



సభ్యత్వ నమోదులో పాల్గొన్న ఉద్యోగులు

కడప సెవెన్‌రోడ్స్: ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు కె.చిన్నయ్య, శైలేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఏపీ ఎన్జీఓ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. అధికారులందరూ సభ్యులుగా నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ పీఆర్సీ ఏర్పాటు అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నగర ఉపాధ్యక్షుడు బాదుల్లా, నాగిరెడ్డి, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

చలిగింత.. మొదలైంది

చలి.. తన పంజా విసురుతోంది. వేకువ జామున ఊరి బైట మంచు దుబ్బటి కప్పేస్తోంది. పొలాలు..చెట్లపై మంచు తెర జాలువారుతోంది. స్వెటర్లు వేసుకున్నా.. మంకీ క్యాపు పెట్టుకున్నా.. గజగజ వణకాల్సిందే. కడప జిల్లాలో ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు 21.3 డిగ్రీలకు చేరింది. ఈ నేపథ్యంలో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, పనులకు వెళ్లే జనంతోపాటు వృద్ధులు, చిన్నారులు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

- జిల్లాలో 21.3 డిగ్రీల ఉష్ణోగ్రతల నమోదు
- ఆరోగ్య జాగ్రత్తలు అవసరమంటున్న వైద్యులు



జాతీయ రహదారిపై దట్టమైన మంచు

కడప రూరల్: ప్రకృతి అందాలు పరవశించే చలికాలంలోకి అడుగుపెట్టాం. ఇప్పటికే నవంబర్ నెల సగం దాటేశాం. మరో పది రోజుల్లో డిసెంబర్‌లోకి అడుగు పెట్టబోతున్నాం. వానాకాలం కనుమరుగైంది. తుఫాను కారణంగా అప్పుడప్పుడు వానలు పడుతున్నాయి. అదే సందర్భంలో జిల్లా వ్యాప్తంగా చలి ప్రారంభమైంది. కనిష్ట ఉష్ణోగ్రతలు క్రమేణా తగ్గుముఖం పడుతున్నాయి. ఈ నెల 14వ తేదీకి ముందు కనిష్టం 25, గరిష్టం 38 డిగ్రీల వరకు నమోదైంది. గడచిన వారం నుంచి ఇప్పటికే నాలుగు డిగ్రీల మేర ఉష్ణోగ్రత తగ్గుముఖం పట్టింది. ఈ నెల 19వతేదీన సాయంత్రంవారు గంటల నుంచి 20వతేదీ ఉదయం 6 గంటల వరకు కనిష్టం 21.3, గరిష్టం 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వర్షాలు పడితే చలి మరింతగా పెరడగానికి అవకావం ఉంటుంది. గాలిలో తేమ శాతం తగ్గడంతో చలి తీవ్రత ఎక్కువగానే కనిపిస్తోంది.

ఈ జాగ్రత్తలు తప్పని సరి

చల్లని గాలులు వీస్తుండడంతో ఉదయం దట్టమైన పొగమంచు కమ్మేసి ఉంటుంది. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, వివిధ పనుల నిమిత్తం వెళ్లే ప్రజలు, కూలీలు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఉదయాన్నే వాకింగ్, జాగింగ్ చేసే వారు ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకోకుంటే జబ్బుల బారిన పడాల్సి వస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఆస్మా జబ్బు ఉన్న వారు శీతాకాలంలో వాకింగ్‌కు వెళ్లకపోవడమే మంచిదని సూచిస్తున్నారు. చలితీవ్రత పెరిగే కొద్ది శ్వాస కోస వ్యాధులు ప్రబలే ప్రమాదన్నందున ఉదయాన్నే బయటకు వెళ్లకపోవడమే ఉత్తమమని,

ఉన్ని దుస్తులకు ధరించాలి

చలి పెరగడంతో శీతాకాలం దుస్తులు విక్రయించే దుకాణాలు ఏర్పాటు చేస్తారు. గుండె సంబంధిత వ్యాధులతో బాధ పడేవారు, జ్వరం, దగ్గ సమస్యలున్నవారు వెచ్చని వాతావరణంలో ఉండేలా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వృద్ధులు, చిన్నారులతోపాటు అన్ని వయస్కుల వారు.. స్వెటర్లు, జర్కిన్, మంకీ టోపీలు ధరించడం మేలు. బయటికి వెళ్లినపుడు చెవుల్లోకి దూది పెట్టుకుని వెళ్లడం మంచిదని చెబుతున్నారు.

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

వ్యక్తిగత పరిశుభ్రత ఎంత ముఖ్యమో, పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యం. దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంటుంది. దోమ కుడితే టైఫాయిడ్, డెంగీ, చికెన్ గన్యా, మెదడువాపు, విష జ్వరాలు వచ్చే అవకాశాలుంటాయి. కాచి చల్లార్చిన నీటిని తాగడం శ్రేయస్కరమని, వేడి వేడి ఆహార పదార్థాలనే తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. శీతల పానీయాలకు, ఐస్ క్రీంలకు దూరంగా ఉండాలని, వంట పాత్రలపై విధిగా మూతలు పెట్టాలని, దోమ తెరలు వాడాలని హెచ్చరిస్తున్నారు.

25న యాదవుల కార్తిక వన భోజనం



వనమహోత్సవ కర పత్రాలను అవిష్కరిస్తున్న యాదవ సంఘ నాయికులు

కడప ఎడ్యుకేషన్: కడప నగరంలో ఈ నెల 25న యాదవుల కార్తిక వన భోజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు నంద్యాల రాజశేఖర్ యాదవ్, నగర అధ్యక్షుడు పుల్లయ్య యాదవ్ తెలిపారు. వనభోజనానికి సంబంధించిన కరపత్రాలను బుధవారం వారు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ నగరంలోని బుగ్గ అగ్రహారంలోని బుగ్గ మల్లేశ్వరస్వామి ఆలయం వద్ద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యాదవులంతా తమ కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో పాములేటి యాదవ్, నాగరాజుయాదవ్, నాగేశ్వరయ్యయాదవ్, బ్రహ్మయ్యయాదవ్, డి.ఎం. ఓబులేసు యాదవ్, విజయ్‌కుమార్ యాదవ్, బుర్రి రెడ్డయ్యయాదవ్, మల్లికార్జున యాదవ్, కావేటి ప్రతాప్ యాదవ్, కొప్పుల శివయాదవ్, రవియాదవ్, బిల్లా రమణ యాదవ్, నాగమల్లయ్య యాదవ్, మద్దిలేటి యాదవ్, నాగేశ్వరయ్య యాదవ్, బాబు యాదవ్, బ్రహ్మయ్య యాదవ్, పెంచలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

దుకాణ యజమానులకు న్యాయం చేయాలి

కడప కోటిరెడ్డిసర్కిల్: డ్రైనేజీ వ్యవస్థ మరమ్మతులతో జీవనోపాధి కోల్పోయే పరిస్థితి రాకుండా తమకు మానవతా దృక్పథంతో న్యాయం చేయాలని కడప ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ దుకాణదారులు కోరారు. విలేకరులతో వారు మాట్లాడుతూ కడప ఆర్టీసీ బస్టాండు కాంప్లెక్స్‌లో కొన్నేళ్లుగా దుకాణాలు నిర్వహిస్తూ సక్రమంగా అద్దె చెల్లించుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామన్నారు. ఆర్టీసీ బస్టాండు వద్ద డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ, మరమ్మత్తులతో దుకాణాలు మూసివేశారన్నారు. దీంతో వ్యాపారాలు లేక ఇంటి వద్ద ఖాళీగా కూర్చోవాల్సి వస్తోందన్నారు. అధికారులు తోడ్పాటు అందించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రావణి, స్టీల్ బాబు యాదవ్, కమాల్‌బాషా, ప్రవీణ్‌కుమార్, ఆరీఫ్, అలీఖాన్, జోసెఫ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

24న పులివెందులలో చిత్రలేఖన పోటీలు



సమావేశంలో మాట్లాడుతున్న గోపాల్

కడప ఎడ్యుకేషన్: విద్యార్థులలో దాగిన సృజనాత్మకత వెలికితీయడానికి, చిత్రలేఖనంపై వారి ఆసక్తి పెంపొందించడానికి ఈ నెల 24న పులివెందులలో చిత్రావతి చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు కడప బాలోత్సవ కమిటీ అధ్యక్షుడు గుర్రాల గోపాల్, కార్యదర్శి లక్ష్మిరాజా తెలిపారు. కడప యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ చిత్రావతి చిత్రలేఖన పోటీలను పులివెందుల గాంధీ సర్కిల్‌లోని అహోబిలాపురం గవర్నమెంట్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చునని తెలిపారు. 6, 7వ తరగతి విద్యార్థులకు మా కుటుంబం అంశంపై, 8 ,9, 10వ తరగతుల వారికి పర్యావరణ పరిరక్షణ అంశంపై పోటీలు ఉంటాయని తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులతోపాటు, కన్సొలేషన్ బహుమతి ఇస్తామన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పేర్ల నమోదుకు కృష్ణారెడ్డి(9573506118), శ్రీనివాసులు(9491367785), వెంకటేశ్వరరెడ్డి (7675063933) లను సంప్రదించాలని తెలిపారు.

పిచ్చిమొక్కల తొలగింపు



పరిసరాలు శుభ్రం చేస్తున్న వలంటీర్లు

వైవీయూ: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని యోగి వేమన విశ్వవిద్యాలయం పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి తెలిపారు. వైవీయూ క్యాంపస్‌లో ఎన్ఎస్ఎస్ యూనిట్-9 ఆధ్వర్యంలో కంప్యూటర్ సైన్స్ విభాగం విద్యార్థులు బుధవారం శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా పిచ్చిమొక్కలను తొలగించి, విద్యార్థులు నడిచే రహదారిని బాగుచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ డా.కె.శ్రీనివాస రావు, వలంటీర్లు పాల్గొన్నారు.

వృద్ధులు, నిరాశ్రయులకు అన్నదానం

కడప అర్బన్: హిమ వర్షిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోటూరు వాస్తవ్యులైన చావలి రామాంజనేయులు, కోడలు వనిత కడప నగరంలోని ప్రేమాలయ నిరాశ్రయుల నివాస వసతి గృహంలో బుధవారం అన్నదానం చేశారు. వీరితోపాటు రాజంపేట వాస్తవ్యులు సుంకర ఉమామహేశ్వరయ్య, సుజాతమ్మ స్నేహాలయ నిరాశ్రయుల వసతి గృహంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో హిమవర్షిణి ఫౌండేషన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఆర్టీసీ కానిస్టేబుల్ గుండ్లకొండ రవి, పుట్టా పురుషోత్తం, దామోదర్, ఎలక్ట్రిషన్ మధుతదితరులు పాల్గొన్నారు.



నిరాశ్రయుల వసతి గృహంలో అన్నదానం చేస్తున్న హిమవర్షిణి ఫౌండేషన్ సభ్యులు

ఆక్రమణలు తొలగించాలి

కడప కార్పొరేషన్ : కడప నగరంలోని పీఎఫ్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు రోడ్డు ఆక్రమణలు తొలగించాలని నగర పాలక సంస్థ కమిషనర్ మనోజ్‌రెడ్డి ఆదేశించారు. టౌన్‌ప్లానింగ్, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి బుధవారం ఆ ప్రాంతంలో పర్యటించి ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రత్నరాజు, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న హౌసింగ్ పీడీ రాజారత్నం

సిద్దవటం : ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ రాజరత్నం తెలిపారు. సిద్దవటం మండలంలోని ఉప్పరపల్లెలో నిర్మాణంలో ఉన్న గృహాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పరపల్లెలో 43 గృహాలు పూర్తి అయ్యాయని, కొన్ని గృహాల పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. లబ్ధిదారులు డ్వాక్రా గ్రూపుల ద్వారా గృహ నిర్మాణాలకు కావలసిన రుణాలను తీసుకొని త్వరగా పనులు చేపట్టాలన్నారు. మార్చి లోపల నిర్మాణాలు పూర్తి కాకపోతే ప్రభుత్వం నుంచి ఎటువంటి బిల్లులు మంజూరు కావని ఆయన పేర్కొన్నారు.
రాత్రివేళల్లో కాలనీలో విద్యుత్ దీపాల సమస్య ఉందని, అలానే విష పురుగులు సంచరిస్తున్నాయని జింకా ఓబులేస్ ఆయన దృష్టికి తీసుకురాగా సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మేరువ బాలాజీ, హౌసింగ్ ఏఈ చెన్నయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుబ్బరాయుడు, వర్క్ ఇన్‌స్పెక్టర్ సునిత, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

అరియర్స్ చెల్లించాలని వినతి

కడప కార్పొరేషన్: 2022 పీఆర్సీ అరియర్స్ మంజూరు చేయాలని యునైటెడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీనివాసులురెడ్డి కోరారు. విద్యుత్ శాఖ టెక్నికల్ డీఈని బుధవారం కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న 23,500 మంది కార్మికులను రెగ్యులర్ చేయాలని, స్కిల్డ్, అన్‌స్కిల్డ్ కార్మికులకు తగిన వేతనాలు ఇవ్వాల కోరారు. ఆపరేటర్లకు సమానమైన వేతనం అందించాలన్నారు. సుదర్శన్‌రెడ్డి, శివశంకర్, సృజన్, డీసీ కొండయ్య, రవీందర్‌రెడ్డి, కొండారెడ్డిపాల్గొన్నారు.

చీటింగ్ కేసు నమోదు

కడప అర్బన్: నగరంలోని ఓ ప్రైవేట్ కళాశాలకు సంబంధించి డాక్టర్ నజీముద్దీన్‌కు విక్రయిస్తున్నట్లు అగ్రిమెంట్ రాసి రూ.30 లక్షలను తీసుకుని మోసం చేశాడన్న అభియోగంతో సుభాన్‌బాషా అనే వ్యక్తిపై వన్‌టౌన్ పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా 26న నిరసన

కడప వైఎస్ఆర్ సర్కిల్ : కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ 13 కార్మిక సంఘాలు, 500 రైతు సంఘాలు ఈ నెల 26న సంయుక్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ కోరారు. బుధవారం నగరంలోని నగరంలోని సీపీఐ కార్యాలయంలో నిరసన కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు, కార్మికులు మరింత పేదరికంలోకి వెళ్లేందుకు మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలే కారణమని తెలిపారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికుడికైనా ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, పరిశ్రమలలో కార్మికుల జీవితాలకు భద్రత కల్పించేలా భద్రత సౌకర్యాలు కల్పించాలని, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు జి.వేణుగోపాల్, శ్రీనివాసులురెడ్డి, దస్తగిరిరెడ్డి, సుబ్రమణ్యం, కేసీ బాదుల్లా, మద్దిలేటి, చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య, రైతు సంఘం నాయకులు మనోహర్‌రెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వామపక్ష నాయకులు

వారసత్వ రక్షణ బాధ్యత భావి పౌరులదే



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, తదితరులు

కడప కల్చరల్ : జిల్లాలో అపురూపమైన వారసత్వ సంపదను రక్షించుకోవాల్సిన బాధ్యత భావిపౌరులైన విద్యార్థులపై ఉందని ఇంటాక్ ప్రతినిధులు మంజులాదేవి, మేరీ జోసెఫెనమ్మ, సుబహ్‌తాహీన్ పేర్కొన్నారు. ప్రపంచ వారసత్వ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శివ శివానీ హైస్కూల్ విద్యార్థులకు వారసత్వ సంపద, హెరిటేజ్ క్లబ్‌ల ఏర్పాటు, ఆవశ్యకతపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంజులాదేవి మాట్లాడుతూ జిల్లాలోని గండికోట, కలమల్ల తెలుగు శాసనం, పాత కలెక్టరేట్ లాంటి వారసత్వ సంపదతోపాటు, ప్రాచీన కళలు, సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మేరీ జోసెఫెనమ్మ సుబహ్ తాహీన్‌లు మాట్లాడుతూ పెద్దలు మనకు అందించినట్లే నేటి బాలలు వారసత్వ సంపదను వారి భావి తరతరాలకు అందించాలని సూచించారు. ఇందుకోసం హైస్కూల్ స్థాయి నుంచి ఇంటాక్ ఆధ్వర్యంలో హెరిటేజ్ క్లబ్ ఏర్పాటు చేసి అందరినీ భాగస్వామ్యం చేస్తామన్నారు. కరస్పాండెంట్ ఎం.రమణి జిల్లా వారసత్వ సంపద రక్షణ కోసం ఇంటాక్ చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం బాలల హెరిటేజ్ క్లబ్ కోసం విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ వి.కిషోర్ కుమార్ రెడ్డి, ఇంటాక్ సభ్యులు గంగాధర్, రాఘవేంద్ర వర్మ, తదితరులు పాల్గొన్నారు.

మెకానిక్‌ల సమస్యలను పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఖాదర్‌బాషా

కడప రూరల్: టూ వీలర్ మెకానిక్‌ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ది కడప టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పఠాన్ ఖాదర్‌బాషా తెలిపారు. స్థానిక అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టూ వీలర్ మెకానిక్‌ల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఆర్థిక స్థోమత లేక వ్యాధుల బారిన పడే వారికి ఆర్థికంగా చేయూతనందించాలని తెలిపారు. వడ్డీ లేని రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. టూ వీలర్ మెకానిజంలో టెక్నాలజీతో కూడిన శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నగర అధ్యక్షుడు మహబూబ్‌బాషా, కోశాధికారి రమణ, వలీ, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రూ.20 వేల సాయం అందించాలి



డీఆర్వోకు వినతిపత్రాన్ని సమర్పిస్తున్న ఏపీ రైతు సంఘం నాయకులు

కడప సెవెన్‌రోడ్స్: రైతులకు పంటల సాగుకు ప్రభుత్వం రూ.20 వేలు వెంటనే చెల్లించాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంవీ.సుబ్బారెడ్డి, కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ కోరారు. డీఆర్వో విశ్వేశ్వరనాయుడును బుధవారం వారు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ రైతులకు రూ.20 వేలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ ముగిసినా ఇవ్వలేదన్నారు. ఖరీఫ్‌లో పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. రబీలో సరఫరా చేసిన రాయితీ శనగలు సరిగా మొలకెత్తలేదని, అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి నష్టపోకుండా చూడాలన్నారు. మైలవరం మండలం వద్దిరాల వద్ద ఏసీసీ సిమెంటు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని 2006లో సుమారు భూసేకరణ చేశారని, ఫ్యాక్టరీ ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. జిల్లాలోని పలు ప్రాజెక్టుల్లో నీళ్ల ఉపయోగించేలా కాల్వలు ఏర్పాటు చేస్తే రైతులకు ఉపయోగం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మనోహర్‌రెడ్డి, పి.రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరాటం



మూడో డివిజన్ సచివాలయం ఎదుట ఆందోళన చేపడుతున్న సీపీఐ నాయకులు

కడప వైఎస్ఆర్ సర్కిల్: ఎన్నికల హామీ మేరకు పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకూ పోరాటం చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర పేర్కొన్నారు. నగరంలోని మూడో డివిజన్ సచివాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా చంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షల చొప్పున ఇస్తామని చెప్పారన్నారు. సిమెంటు, ఇసుక, ఇటుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలన్నారు. సిమెంట్, ఇసుక, ఇనుము, ఇటుక, కంకర ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. ఇప్పటికే పట్టణాల్లో ఒక సెంటు ఉన్నవారు 2 సెంట్ల కొరకు, గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లకు పైబడి పట్టా ఉన్నవారంతా మూడు సెంట్ల కొరకు దరఖాస్తులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి ఎన్.వెంకటశివ, నగర ఈస్ట్ జోన్ సీపీఐ కార్యదర్శి బి.శంకర్ నాయక్, సహాయ కార్యదర్శులు సుబ్బరాయుడు, భాగ్యలక్ష్మి, బ్రహ్మయ్య, మల్లికార్జున, చైతన్య, కుమారి, నర్సమ్మ, రమణ, పాల్గొన్నారు.

జీనోమ్ ఎడిటింగ్‌పై అవగాహన పెంచుకోవాలి



ఆచార్య పులి చంద్ర ఓబుళరెడ్డిని సత్కరిస్తున్న ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు

వైవీయూ: జీనోమ్ ఎడిటింగ్‌పై సైన్స్ విభాగం విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని వైవీయూ వృక్షశాస్త్ర విభాగం ఆచార్యులు డాక్టర్ పులి చంద్ర ఓబులరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ స్టార్ స్టేటస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రత్యేక ఉపన్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నూతన విషయాలను అధ్యయనం చేయడం ద్వారా పరిశోధనలు చేయాలనే కాంక్ష పెరుగుతుందన్నారు. అనంతరం నూతన అంశాలైన జీనోమ్ ఎడిటింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.ఎం.రమేష్, అధ్యాపకులు రాజశేఖర రెడ్డి, సురేష్‌బాబు, శివరామకృష్ణ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పిల్లల హక్కుల కోసం నిలబడండి



మాట్లాడుతున్న జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్

కడప అర్బన్: పిల్లల హక్కుల కోసం నిలబడాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ, జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు. అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప ప్రభుత్వ బాలుర వసతి గృహంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ బాలల సంరక్షణ కోసం స్నేహపూర్వక న్యాయ సేవా పథకం 2015 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వీరయ్య, సాంబశివరావు, లక్ష్మి, వరమ్మ, సుమిత్ర, మన్సూర్ అలీఖాన్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీజీబీ కార్యాలయం తరలింపు తగదు



షర్మిలకు వినతిపత్రం సమర్పిస్తున్న బ్యాంకు అసోసియేషన్ ప్రతినిధులు

కడప కోటిరెడ్డిసర్కిల్: కడపలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం తరలింపు తగదని ఏపీజీబీ గ్రామీణ బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు హరిప్రసన్నకుమార్, జగదీశ్వర్ రెడ్డి కోరారు. పీసీసీ అధ్యక్షురాలు షర్మిలను బుధవారం వారు కలిసి వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన స్థలంలోనే ఏపీజీబీ సొంత భవనాన్ని కలిగి ఉందన్నారు. ఏపీలో నాలుగు గ్రామీణ బ్యాంకులు కలిపి(ఏపీజీబీ, చైతన్య గోదావరి, సప్తగిరి, ఏపీ వికాస్ గ్రామీణ బ్యాంకు) ఒక బ్యాంకుగా ఏర్పడుతున్నందున దాని ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని కోరారు. జిల్లాలో ఏపీ ప్రగతి గారమీణ బ్యాంకు 552 శాఖలో 46,344 కోట్లతో మిగిలిన వాటికన్నా అగ్రగామిగా ఉందని తెలిపారు. ఉద్యోగులు సూచించిన అంశాలను ఏపీ చీఫ్ సెక్రటరీకి వివరిస్తామని షర్మిల తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమంతరెడ్డి, మహమ్మద్, వేణుగోపాల్, పీవీ.రాహుల్ తేజ్, కేఎస్ లోహిత్ మనోజ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.